క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ర్యాంక్


కొవ్వూరు గీతిక

సత్తుపల్లి: ఇంటర్ విద్యార్థి కొవ్వూరు గీతిక ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించింది. ఆమెను ఎమ్మెల్యే మట్టా రాగమయి, కేపీఆర్ గౌతమ్ స్కూల్ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి అభినందించారు.

బాబా ఆలయంలో మంత్రి పూజలు


పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి: మండలంలోని కొత్తూరు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట చలసాని సాంబశివరావు, చల్లగుళ్ల నర్సింహారావు, కొప్పుల నరేందర్‌రెడ్డి ఉన్నారు.

జామాయిల్ తోట పరిశీలించిన నాయకులు

తల్లాడ: మండలంలోని బాలాపేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన జామాయిల్ తోటను బీజేపీ నాయకులు బుధవారం పరిశీలించారు. బాలాపేటకు చెందిన రైతు బంగారు వెంకటకృష్ణ 15 ఎకరాల్లో జామాయిల్ తోట సాగు చేయగా ఈ నెల 21వ తేదీ రాత్రి వచ్చిన గాలి దుమ్ముకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో జామాయిల్ చెట్లు కాలిపోయాయి. నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆపతి వెంకటరామారావు, తాళ్లూరి ఆదినారాయణ, ఎల్లంకి సుధాకర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీటీరోడ్డు పనులు

కల్లూరురూరల్: మండలంలోని పెద్దకోరుకొండి నుంచి బస్వాపురం వరకు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా నడుస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ పర్యవేక్షణలో ఎస్‌ఎల్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం వల్ల కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి నుంచి తల్లాడ మండలం బస్వాపురానికి మార్గం ఏర్పడుతుంది.

ట్రాలీ ఆటో బోల్తా..

వేంసూరు: ట్రాలీ ఆటో బోల్తా కొట్టడంతో పలువురికి గాయాలైన ఘటన మండలంలోని చౌడవరంలో చోటుచేసుకుంది. కల్లూరు మండలంలోని లోకవరం గ్రామానికి చెందిన కొందరు ట్రాలీ ఆటోలో వేంసూరు మండలం చౌడవరంలో వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం అదే ట్రాలీలో తిరిగి వస్తుండగా చౌడవరంలో మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. గాయపడినవారిని స్థానికులు సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అందులో ఒకరిని ఖమ్మం తరలించారు. ఎస్‌ఐ వీరప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేశారు.

మారెమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కల్లూరు: పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ వద్దనున్న మారెమ్మతల్లి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు, సత్యంబాబు, కృష్ణ, ప్రభాకర్‌రావు, నగేశ్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కనకదుర్గ, రమేశ్, నర్సింహారావు, శ్రీకాంత్, సుబ్బారావు, భరత్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

చింతకాని: మండలంలోని వందనం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట కోట రాంబాబు, అంబటి వెంకటేశ్వర్లు, కిలారు మనోహర్‌బాబు, ఆలస్యం బస్వయ్య, పాశం సంజీవరెడ్డి, కన్నెబోయిన సీతారామయ్య, మండవపు శ్రీను, బొమ్మెర రాంమూర్తి, రాఘవరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కల్లూరురూరల్: మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో చెరువు కట్ట వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో బుధవారం శ్రీబీరప్పకామ రాతి స్వామి, మహంకాళి, చంద్రమ్మ, ముత్యాలమ్మ, పోతురాజుల స్వామి విగ్రహ, యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణపురంలో ఆంజనేయస్వామి గుడిలో మహాగణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలల సత్తా..


కారేపల్లి: ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్

వైరా: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు సత్తా చాటాయి. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో స్వాతి బిందు 925 మార్కులు, బైపీసీలో అఖిల 929, ప్రథమ ఎంపీసీలో నిఖిత 448, బైపీసీలో ఆర్.నాగసుష్మ 407 మార్కులు సాధించారు. బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఎంపీసీలో పి.నాగమణి 985, బీపీసీలో ఎం.సింధు 975, ప్రథమ ఎంపీసీలో ఎస్.భవిత 466, బైపీసీలో డి.మానస 435 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 42 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో 16 మందికి గాను 11 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌లో 68 మందికి గాను కేవలం 14 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 30 మందికి గాను 8 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్ ఎంపీసీలో టి.సోమశేఖర్ 445 మార్కులు, బైపీసీలో బి.మౌనిక 415, సీఈసీలో షేక్ షఫియా 381 మార్కులు సాధించారు.

గురుకుల విద్యార్థుల విజయం

ఎర్రుపాలెం: ఎర్రుపాలెంలోని గురుకుల కళాశాల ద్వితీయ సీఈసీలో టి.స్మైలీ, కె.భూమిక 885, ఎంఈసీలో పి.ఉమామాధవి 859, ప్రథమ సీఈసీలో పి.నవ్య 456, సీహెచ్ అఖిల ఎంఈసీలో 452 మార్కులు సాధించారు. బనిగండ్లపాడు జీజేసీలో ద్వితీయ ఏడాది విద్యార్థులు 57 మందికి గానూ 41, ప్రథమ సంవత్సరంలో 103 మందికి గాను 35 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.మహేశ్వరి (బైపీసీ) 978 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో ఎస్‌కే మస్తాన్‌బీ 405 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

కల్లూరులో 65 శాతం ఉత్తీర్ణత

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ ఎంపీసీలో (ఈఎమ్)ఎస్‌కే యాకూబ్ పాషాకు 386 మార్కులు, బైపీసీలో (ఈఎం) కోలా సుజాతకు 349 మార్కులు వచ్చాయి. హెచ్‌ఈసీలో ఉపేందర్ 464 మార్కులు సాధించాడు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ద్వితీయ ఎంఈసీలో 55.5 శాతం, సీఈసీలో 100 శాతం, ప్రథమ ఎంఈసీలో 43 శాతం, సీఈసీలో 86.8 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగు గిరిజన బాలికల కళాశాల ప్రథమ ఎంపీసీలో భూక్యా భార్గవి 462, వడ్లకుంట భవిత 439, జర్పులు సౌందర్య 429 మార్కులు సాధించారు. బైపీసీలో భూక్యా లేఖన 428, శ్రీరామ్ ప్రశాంతి 412, జాహ్నవి 404 మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో మూడు సంధ్య 965, గుగులోతు స్వాతి 964, బాణోతు వైశాలి 957 మార్కులు సాధించారు. బైపీసీలో శెట్టి సింధు 951, వై.అంకిత 945, పి.సంధ్య 945, జి.త్రివేణి 948 మార్కులు సాధించారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ద్వితీయ ఎంపీసీలో ఎం.శ్రీనవ్య 985, బి.సోమసాత్విక్ ఈఅండ్‌సీటీలో 911 మార్కులు, హెచ్‌ఈసీలో శివరాం 886 మార్కులు సాధించారు.

కారేపల్లిలో..

కారేపల్లి: కారేపల్లి మోడల్ కళాశాల, మైనార్టీ గురుకులం, కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. మోడల్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో బి.అనూష 961, బి.కావ్య 948, బైపీసీలో బి.భవాని 940, జి.నిఖిత 920 మార్కులు, సీఈసీలో ఎ.భవ్యశ్రీ 939, డి.రమ్య 868 సాధించారు. ప్రథమ ఎంపీసీలో కె.దివ్యశ్రీ 464, పి.హర్షిత 453, బైపీసీలో భార్గవి 427, నిఖిత 403 సాధించారు. మైనార్టీ బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో ఎస్‌కే ఆసియా 968, ఎస్.లక్ష్మిఉత్తేజిత 945, బైపీసీలో ఎస్‌కే నస్రీన్ 972, ఎం.మేరిగ్రేస్ 942, ప్రథమ ఎంపీసీలో ఎస్‌కే శైనూజ 462, జి.కావేరి 460, బైపీసీలో జి.దివ్యశ్రీ 434, ఎస్‌కే జైబున్నీసా 428 సాధించారు. జీజేసీలో ప్రథమ సంవత్సరం 59 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం తెలిపారు.

ముదిగొండలో..

ముదిగొండ: స్థానిక జీజేసీలో ఇంటర్ ద్వితీయ ఎంపీసీలో కోరుట్ల గోపి 974, రాజ శివపవన్ 946, శిరీష 942, ప్రథమ ఎంపీసీలో ఉసికల వైష్ణవి 432, రిజ్వాన 426 సాధించారు. న్యూలక్ష్మీపురం కేజీబీవీలో ద్వితీయ ఎంపీసీలో ప్రవళిక 937, హిమవర్షిణి 896, దివ్య 892, ప్రథమ బైపీసీలో పూజిత 416, నాగమానస 402, ఎంపీసీలో శిల్ప 406 మార్కులు సాధించారు.

బోనకల్‌లో..

బోనకల్: స్థానిక జీజేసీలో ద్వితీయ ఎంపీసీలో తేజ 959, నవ్య 907, ప్రథమ ఎంపీసీలో ఉష 408, బైపీసీలో అభిరామ్ 403, హెచ్‌ఈసీలో నందిని 421, సీఈసీలో అనిల్‌కుమార్ 369 సాధించారు.

కేజీబీవీ విద్యార్థినికి స్టేట్ ర్యాంక్..!


బి.ఆదిలక్ష్మి (కేజీబీవీ)

చింతకాని: మండలంలోని లచ్చగూడెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.ఆదిలక్ష్మి 983 మార్కులు సాధించింది. బైపీసీలో పి.అనూష 950, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.హర్షశ్రీ 461, బైపీసీలో ఎం.హేమలత 407 మార్కులు సాధించారు. నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పి.స్వాతిక 925 మార్కులు, బైపీసీలో ఎం.నాగజ్యోతి 849 మార్కు లు సాధించారు. ప్రథమ ఎంపీసీలో టి.సౌజన్య 418, బైపీసీలో పి.సింధు 377 మార్కులు సాధించారు. ఒకేషనల్ ద్వితీయలో మరీదు హనుగోపి 946, ప్రథమ ఏడాదిలో షేక్ జాన్ మియా 475 మార్కులు సాధించారు. కేజీబీవీల్లో బి.ఆదిలక్ష్మిది టాప్ ర్యాంక్ అని ఎస్‌ఓ తెలిపారు.

ప్రైవేట్ కళాశాలల హవా..


తల్లిదండ్రులతో పూజిత, రజిమున్, భరత్‌కుమార్


తల్లాడ: షేక్ సమీరాకు స్వీట్ తినిపిస్తున్న ప్రవీణ్

వైరా: వైరా మధు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఎంపీసీలో ఎం.నవీన్‌తేజ 981, ఎం.కల్యాణి 954, బైపీసీలో కె.స్వర్ణప్రియ 941, కె.రమ్యశ్రీ 937, సీఈసీలో ఎన్.ఉమామహేశ్వరి 892, పి.రాణి 852 మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీలో వి.గోపి 444, బైపీసీలో ఎం.దివ్యశ్రీ 419, సీఈసీలో ఎ.సాయినితిన్ 471 మార్కులు సాధించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ క్రాంతి జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సీఈసీలో ఎం.గౌతమి 464, ఎం.శ్రావణి 444, ఎస్.భవాని 436, సీహెచ్ సౌజన్య 428, హెచ్‌ఈసీలో ఎండీ ఫరీనా 436, ఎంపీసీలో ఎస్‌కే సానియా 448, ఎస్‌కే రియాజ్ 440, బైపీసీలో జి.భాగ్యలక్ష్మి 422, ద్వితీయ సీఈసీలో షేక్ రిజ్వానా 945, ఎంపీసీలో షేక్ మైబూబీ 938, షేక్ హర్షద్ 908, బైపీసీలో బి.షారోన్ 800 మార్కులు సాధించారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి: మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన ఇందూరి రష్మిత ఎంపీసీలో 468 మార్కులు సాధించింది. ఆమె ఖమ్మం ఎస్‌ఆర్ కళాశాలలో చదివింది. పెనుబల్లి జీజేసీలో ద్వితీయ ఎంపీసీలో అంకిత 982, సీహెచ్ సతీశ్ 978, ఎస్‌కె ఫైజల్ 975, బైపీసీలో పి.మానస 901 మార్కులు సాధించారు. టేకులపల్లి మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరంలో 40 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.నాగరాజు తెలిపారు. అడవిమల్లెల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 90 శాతం, ద్వితీయ సంవత్సరం 82 శాతం ఉత్తీర్ణత సాధించారు.

తల్లాడలో..

తల్లాడ: కేఎస్ఎం కళాశాల ప్రథమ ఎంపీసీలో కటికి పూజిత, ఎండీ రజిమున్ బేగం, పల్లెలపాటి భరత్ కుమార్ 468, కటికి శరణ్య 467, ఇంటి లక్ష్మీప్రసన్న 465, బైపీసీలో ముచ్చర్ల జ్యోతి 406, ద్వితీయ ఎంపీసీలో షేక్ సమీరా 970 మార్కులు సాధించారు.

కల్లూరులో..

కల్లూరు: ప్రతిభ కళాశాల ప్రథమ ఎంపీసీ (ఈఎం)లో ఎస్.నవదీప్ 466, బైపీసీలో జి.వర్షిణి 426, సీఈసీలో కె.గోపినాథ్ 431, ద్వితీయ ఎంపీసీలో ఆర్.మధులత 973, బైపీసీలో వైష్ణవి 953, సీఈసీలో టి.వెంకటేశ్ 833 మార్కులు సాధించారు.

శ్రీనారాయణకు ర్యాంక్‌లు..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీనారాయణ కళాశాలకు చెందిన సీహెచ్ ఆకాష్, బి.అజయ్, గోవర్ధన్ ప్రథమ ఎంపీసీలో 467 మార్కులు సాధించారు. శాంతినికేతన్ కళాశాల ద్వితీయ బైపీసీలో ఆర్.సుమచందన 991, సీఈసీలో ఆర్.మాధురి 941 మార్కులు సాధించారు. స్థానిక శ్రీవాణి కళాశాల ద్వితీయ ఎంపీసీలో శ్రీలక్ష్మి వైష్ణవి 991, ప్రథమ బైపీసీలో జె.లక్ష్మి ప్రియాంక 436 మార్కులు సాధించారు. పట్టణంలోని విద్యాభారతి కళాశాల ప్రథమ ఎంపీసీలో బి.కృష్ణకాసిక్‌రెడ్డి 467, ద్వితీయ ఎంపీసీలో భరద్వాజ్ 988, కె.బాలాజీ 987 మార్కులు సాధించారు.

అంకమ్మ జాతర ప్రారంభం


తల్లాడ: తోరణాలు కడుతున్న భక్తులు


సత్తుపల్లిరూరల్: అంకమ్మతల్లి తిరునాళ్లలో భక్తులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంలో బుధవారం అంకమ్మ జాతర ప్రారంభమైంది. గ్రామ ఇలవేల్పులైన అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ నెల 28 వరకు జాతర వైభవంగా జరగనుంది. అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ మంత్రోచ్ఛరణలతో ఐదు రోజుల పాటు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. మొదటి రోజు ఆలయంలో తోరణాలు కట్టి పూజలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు దొడ్డా చిన్న శ్రీను, మారెల్ల దేవేందర్, దుగ్గినేని సత్యనారాయణ, నున్నా వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల వెంకటయ్య, మారెళ్ల ప్రసాద్‌రావు, రాయపాటి నర్సింహారావు, తోట శ్రీనివాసరావు, సుంకర రాజారావు, తాళ్లూరి బుల్లిరాములు, షేక్ నాగులు పాల్గొన్నారు.

ముగిసిన బేతుపల్లి అంకమ్మతల్లి తిరునాళ్లు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి గ్రామంలోని శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్లు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, బద్దెగొర్ర, చంద్రపట్నం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏసీపీ అనిశెట్టి రఘు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేశారు. తిరునాళ్లకు సత్తుపల్లి పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఏపీలోని కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సదాశివునిపేటలో..

మండలంలోని సదాశివునిపేట శ్రీఅంకమ్మతల్లి, శ్రీమహాలక్ష్మితల్లి తిరునాళ్లు మూడో రోజు బుధవారం కొనసాగాయి. గండ దీపాలు, పెద్ద తిరునాళ్ల కార్యక్రమాలు నిర్వహించారు. భారీగా భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లయన్స్‌క్లబ్ వీడీజీ-2 మధు మృతికి సంతాపం


నంబూరి మధు (ఫైల్)

వైరా: లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, దాల్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు నంబూరి మధు బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. వైరాలో లయన్స్‌క్లబ్ స్థాపన, ఉన్నతికి కృషి చేసిన ఆయన వివిధ ఆలయాల చైర్మన్‌గానూ పనిచేశారు. మధుకు బుధవారం ఉదయం తీవ్రమైన గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ బాధ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు జి.బాబూరావు, తీగల మోహన్‌రావు, అమరేందర్‌రెడ్డి, సీహెచ్.శివప్రసాద్, యారాల ప్రభాకర్‌రెడ్డి, సాతులూరి సత్యనారాయణ, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, పెనుగొండ ఉపేందర్‌రావు తదితరులు సంతాపం ప్రకటించారు. అలాగే, ఆయన మృతదేహం వద్ద వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట ఆక్రమణ

ముదిగొండ: మండలంలోని మాధాపురంలోని జామాయిల్ చెరువుకట్టను కొంతమంది ఆక్రమిస్తున్నారని మాధాపురం రైతులు తహసీల్దార్ రామారావుకు వివరించారు. చెరువుకట్ట ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. చెరువును సైతం ఆక్రమిస్తున్నారని వారు వివరించారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

తల్లాడ: తల్లాడలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ మిట్టకోల చంద్రమౌళి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ కె.శ్రీదేవి, పీఆర్ ఏఈ అశోక్, ఏపీఓ కోటయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలర్ పారిశుద్ధ్య పనులు

మధిర: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు బుధవారం స్వయంగా పారిశుద్ధ్య పనులు చేశారు. మున్సిపాలిటీలో 9, 10 వార్డుల్లో మల్లాది వాసు, సవిత దంపతులు కౌన్సిలర్లుగా గెలుపొందారు. వార్డుల్లో పారిశుద్ధ్యం సక్రమంగా లేదని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో వాసు స్వయంగా పనులను చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ట్యాంకుబండ్ వాకర్స్ ట్రాక్‌పై పెరిగిన కంపచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన్ను వార్డు ప్రజలు అభినందించారు.

ఉపాధి పనుల పరిశీలన


కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి

ముదిగొండ: మండలంలోని మల్లారం, వల్లభి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి బుధవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాషా, ఇంతియాజ్ పాల్గొన్నారు.

జిజ్ఞాస పోటీల్లో ద్వితీయ స్థానం


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తదితరులు

సత్తుపల్లి: రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగంలో బీఏ విద్యార్థులు ఎం.ఆదర్శ్, పి.వెంకట్, ఎస్.అనిల్‌కుమార్, పి.ఆదిత్య, గోపిచంద్ ద్వితీయ స్థానంలో నిలవగా రూ.21 వేలు నగదు పురస్కారాలను పొందారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అభినందించారు.

ఓటర్ స్లిప్పులు అందించాలి..


కల్లూరురూరల్: మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేంద్ర

కల్లూరురూరల్: పార్లమెంట్ ఎన్నిలకు సంబంధించి ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులను అందించాలని బీఎల్‌ఓలకు కల్లూరు ఆర్డీఓ ఎల్.రాజేంద్ర సూచించారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి గ్రామాల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీపై బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్క ఓటరుకు బీఎల్‌ఓ ఓటరు స్లిప్పులు అందించాలని, తర్వాత సంతకం సుకోవాలని సూచించారు. సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా బీఎల్‌ఓలు కృషి చేయాలని పేర్కొన్నారు. స్లిప్పులను ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ పులి సాంబశివుడు, డిప్యూటీ తహసీల్దార్ బాబ్జీప్రసాద్, అన్వర్, స్టాలిన్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలి

వైరా: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి బీఎల్‌ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణు, సెక్టార్ అధికారి కరుణశ్రీ పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జాగ్రత్తగా పోల్ స్లిప్పులను పంపిణీ చేయాలని సూచించారు.

పంపిణీ ప్రారంభం

పెనుబల్లి: వచ్చేనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. తహసీల్దార్ గంటా ప్రతాప్ బీఎల్‌ఓలకు ఓటర్ స్లిప్పులను అందజేశారు. వారు మండలంలోని 50 పోలింగ్ స్టేషన్ల వారీగా ఇంటింటికీ తిరిగి స్లిప్పులను పంపిణీ చేస్తారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పృథ్వీరాజ్

మధిరరూరల్: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో బుధవారం ప్రజలకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ కూలీలు ఉదయం పొలం పనులకు వెళ్లి 11 గంటల లోపు తిరిగి ఇంటికి రావాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లీల, వెంకటలక్ష్మి, విజయ్‌కుమార్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు


పరీక్షలు చేస్తున్న డాక్టర్ స్రవంతి

బోనకల్: మండలంలోని రాపల్లి, గోవిందాపురం (ఎల్), చొప్పకట్లపాలెం గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారి స్రవంతి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, దానయ్య, రాజ్యలక్ష్మి, స్వర్ణమార్త, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ మార్పులపై అవగాహన ఉండాలి


బహుమతులు సాధించిన విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు చదువుతోపాటు పర్యావరణ మార్పులపై అవగాహన కలిగి ఉండాలని, ఇందుకు ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ తనవంతు సహకారాన్ని అందిస్తుందని ఆ సంస్థ జిల్లా ప్రతినిధి జి.రామకృష్ణ అన్నారు. గ్లోబల్ వార్మింగ్ డే సందర్భంగా ఎయిడ్ సంస్థ నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన చావాస్ భార్గవీలక్ష్మి, టి.వైష్ణవితో పాటు ఇతర విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత బి.మధుసూదన్‌రాజు మాట్లాడారు. భావితరాలు పర్యావరణ కాలుష్యం గురించి తెలుసుకొని తగిన జాగ్రత్తలు పాటించి భూగోళాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నరుకుళ్ల సత్యనారాయణ, క్రిష్టఫర్, అనిల్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

తల్లాడ: దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా అన్నారు. బుధవారం తల్లాడ, నారాయణపురం, అంబేడ్కర్‌నగర్, రెడ్డిగూడెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తల్లాడలో షాపుల వెంట తిరిగి ప్రచారం చేశారు. కేంద్రం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. కార్యక్రమంలో ఆపతి వెంకటరామారావు, నన్నపనేని శారద, గాదె కృష్ణారావు, చౌడా నాగేశ్వరరావు, శ్రీహరి, రవితేజ పాల్గొన్నారు.